మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 231
పేజీలు : 3

సోమవారం 23.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

# రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం

- అన్నదాతల ఖాతాల్లో జమయ్యేది నేడు
- నర్మెట్ట పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభం

**టి మీడియా, మార్చి 22, సిద్దిపేట :** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.



### పంటల విధానంలో మార్పులు రావాలి

తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు.సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. - రేవంత్ రెడ్డి, సీఎంతెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేయనున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. రెండో విడతగా ఇరవై రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి.పంటల మార్పిడి చేస్తే బోనస్ : పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్రంలో అధిక కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్‌పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి.ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికోసం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025-26 బడ్జెట్‌లో రూ.1,800 కోట్లు కేటాయించింది. ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర నూనె గింజలు, మొక్కజొన్న, పసుపు, పప్పు ధాన్యాలు, వేరు శనగ పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని రైతుల నుంచి డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే 2026-27 బడ్జెట్?లో పంటల బోనస్?కు మొత్తంగా రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది.

# భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి

- అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం

**టీ మీడియా, మార్చి 22, మధిర :**



అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

# మంత్రులతో ప్రధాని మోదీ సమీక్ష

- నిరంతరంగా ఇంధన సరఫరా చేసేందుకు చర్యలు



**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సీనియర్ మంత్రులతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై ప్రధాని మోదీ చర్చించారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు.

### సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రయత్నాలు

మరోవైపు గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపులను పెంచింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాను పెంచేందుకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ దరఖాస్తులను 10 రోజులలోపు పరిష్కరించాలని పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థఆదేశించింది. ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, పీఎన్‌జీకి మారాలని పట్టణ, నగరాల్లోని వాణిజ్య ఎల్పీజీ వినియోగదారులకు సూచించింది. గృహ ఎల్పీజీ సరఫరా స్థిరంగా ఉందని, పంపిణీ కేంద్రాల వద్ద ఎక్కడా సరఫరా నిలిచిపోలేదని, పేర్కొంది. భయాందోళనలతో చేసే బుకింగ్‌లు కూడా తగ్గుముఖం పట్టాయని పేర్కొంది.

# కాంగ్రెస్‌లో ఉండలేను..

- పార్టీ వీడటానికి కారణాలపై జీవన్ రెడ్డి లేఖ




**టీ మీడియా, మార్చి 22, జగిత్యాల :** కాంగ్రెస్‌తో సుదీర్ఘ ప్రయాణానికి జీవన్ రెడ్డి గుడ్ బై చెప్పారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. ఈ మేరకు పార్టీని వీడటానికి గల కారణాలపై లేఖను విడుదల చేశారు. గత 20 నెలలుగా మానసిక క్షోభను అనుభవిస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. అవమానాలు భరిస్తూ కాంగ్రెస్‌లో ఉండలేనని స్పష్టం చేశారు.నాలుగు దశాబ్దాలకు పైగా నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులను ఉద్దేశించి జీవన్ రెడ్డి లేఖ రాశారు. గత 20 నెలలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను మీరంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇంకా అవమానాలకు గురవుతూ.. మానసిక క్షోభతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం సాధ్యం కాదని అన్నారు. భవిష్యత్ ప్రణాళికపై మార్చి 25వ తేదీన నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఇందుకోసం జగిత్యాల పట్టణం గొల్లపల్లి రోడ్డులోని బండారి గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేశానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొని మీ సూచనలతో పాటు, రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, అండదండలతో, మానసిక స్థైర్యం కలగిస్తూ మార్గదర్శకంగా నిలవాలని కోరారు.ఇక ఈ నెల 27వ తేదీ నుంచి జీవన్ రెడ్డి గ్రామాల బాట కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో తనకు జరిగిన అన్యాయం గురించి ప్రజలకు వివరించి, పార్టీ మార్పుపై ప్రజాభిప్రాయం సేకరించనున్నారు. కాగా, మంత్రులు చెప్పినా, హైకమాండ్ వద్దన్నా జీవన్ రెడ్డి రాజీనామాకే సిద్ధపడ్డారు. నిన్న రాష్ట్ర మంత్రులు జీవన్ రెడ్డిని కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ, ఆయన తన మనసులోని మాటను వారికి స్పష్టంగా తెలియజేశారు. సారీ.. శ్రీధర్. ఆత్మాభిమానం చంపుకొని, గౌరవాన్ని వదులుకొని కాంగ్రెస్‌లో కొనసాగలేను. మీకో దండం. మీ పార్టీకో దండం. ఇంతదూరం వచ్చి నన్ను కలిసినందుకు ధన్యవాదాలు. పార్టీలో కొనసాగడం మాత్రం ఇక జరిగే పనికాదంటూ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి మంత్రులకు స్పష్టంచేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మె ల్యే మేడిపల్లి సత్యం శనివారం జగిత్యాలలోని జీవన్‌రెడ్డి నివాసానికి వచ్చి గంటకుపైగా ఆ యనతో చర్చలు జరిపారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, 20 నెలల క్రితం సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో జీవన్‌రెడ్డికి ప్రాధాన్యత తగ్గిపోవడం, పార్టీ ఫిరాయించి వచ్చిన ఎమ్మెల్యే న ం జ య్ ు క ు వ ా ర్ క ు అధిష్ఠానం, సీఎం రేవంత్ మద్దతు పలుకడం తో జీవన్‌రెడ్డి మానసిక వేదనకు గురవుతూ వస్తున్నారు.

# ఇరాన్‌పై భూతలదాడులకు పెంటగాన్ సమగ్ర వ్యూహం

- దానికే ట్రంప్ మొగ్గు: నివేదిక

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో :**



ఇరాన్‌పై భూతల దాడులకు అమెరికా రక్షణశాఖ సమగ్ర వ్యూహాలను రూపొందించింది అంటూ ఓ అమెరికన్ మీడియా సంస్థ కథనాన్ని ప్రసారం చేసింది. ఇందుకోసం సర్వ సన్నద్ధంగా ఉండేందుకు చేపట్టాల్సిన నిర్దిష్ట సిఫారసులు, సూచనలను అత్యున్నత స్థాయి సైనిక కమాండర్లు అందించారని పేర్కొంది. సంబంధిత వర్గాలు ఈ వివరాలను తమకు చెప్పాయని కథనంలో పేర్కొన్నారు. ఇరాన్‌పై భూతల దాడికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు చూపుతున్న విషయాన్ని ఈ కథనం గుర్తుచేసింది. అయితే ఎప్పుడు, ఏ పరిస్థితుల్లో ఇరాన్‌పై భూతల దాడిని మొదలుపెట్టాలనే దానిపై ప్రెసిడెంట్ ట్రంప్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై అమెరికా అత్యున్నత స్థాయి సైనిక అధికారులతో ట్రంప్ రహస్య చర్చలు జరపారని, అక్కడ పలు సున్నితమైన అంశాలను చర్చించినందున ఆ వివరాలు బయటికి రాలేదని పేర్కొంది.

### అన్ని ఆప్షన్లు ఉంటే, అదే తుది నిర్ణయం కాదు

ప్రస్తుతానికైతే ఏ దేశానికీ అమెరికా సైనికులను పంపాలని ప్రెసిడెంట్ ట్రంప్ భావించడం లేదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రెటరీ కెరోలిన్ లీవైట్ ఆదివారం స్పష్టం చేశారు. ఇటీవలే వైట్‌హౌస్ ఓవల్ ఆఫీస్ వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యల్లోనూ ఈ విషయం క్లియర్‌గా ఉందన్నారు. ఎలాంటి సంక్షోభ పరిస్థితినైనా ఎదుర్కొనేలా కమాండర్ ఇన్ చీఫ్ హోదాలో ఉండే అమెరికా ప్రెసిడెంట్ ఎదుట వీలైనన్ని ఎక్కువ ఆప్షన్లను సిద్ధంగా ఉంచడమే పెంటగాన్ పని అని ఆమె తేల్చి చెప్పారు. కేవలం ఆ ఆప్షన్లను సిద్ధంగా ఉంచినంత మాత్రాన, వాటిలో ఉన్నదాన్నే తుది నిర్ణయం అనుకోవడం సరికాదన్నారు.

### భూతల దాడిపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

గత గురువారం (మార్చి 19న) వైట్‌హౌస్‌లోని తన కార్యాలయం (ఓవల్ ఆఫీస్)లో విలేకరులతో మాట్లాడుతూ ప్రెసిడెంట్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేసే అవకాశాలు ఉన్నాయా అని విలేకరులు ప్రశ్నించగా, లేదు అని ట్రంప్ బదులిచ్చారు. తాను ఏ దేశానికీ అమెరికా సైనికులను పంపడం లేదని స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా భూతల దాడి చేసే అవకాశాలున్నా, ఆ విషయాన్ని తాను విలేకరులకు చెప్పకూడదన్నారు.

### ఇరాన్‌లోని రవాణా మార్గాల ఆక్రమణకు ప్లాన్

ఇక ఇరాన్‌పై అమెరికా భూతల దాడి ప్లాన్‌తో ముడిపడిన కీలక వివరాలను అమెరికన్ మీడియా కథనంలో ప్రస్తావించారు. ఇరాన్‌లోని ప్రధాన రవాణా మార్గాలను ఎలా అదుపులోకి తీసుకోవాలి ? ఆ దేశ సైనికులు, పారామిలిటరీ బలగాలను ఎలా నిర్బంధించాలి ? వారిని ఏయేచోట్ల దిగ్బంధించాలి? వంటి అంశాలపైనా అమెరికా ఆర్మీ ప్రత్యేక సమావేశాల్లో చర్చించారని పేర్కొన్నారు.

### పారాచూట్ల ద్వారా ఇరాన్‌లోకి అమెరికా సైనికులు

అమెరికా సైన్యంలోని కీలకమైన 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌కు చెందిన వేలాది మంది సైనికులు ఇప్పటికే పశ్చిమాసియా ప్రాంతం దిశగా బయలుదేరారు. ఈ డివిజన్ సభ్యులు విమానాల నుంచి పారచూట్ల ద్వారా భూమిపైకి దిగడంలో దిట్టలు. బహుశా వీరినే భూతల దాడులకు అమెరికా ఆర్మీ వినియోగిస్తుందనే అంచనాలు వెలువడుతున్నాయి. సముద్ర మార్గం ద్వారా భూతల దండయాత్రలు చేయడంలో నిష్ణాతులైన మెరైన్ ఎక్స్‌పీడిషనరీ యూనిట్ (ఎంఈయూ) సభ్యులు కూడా 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌లో ఉంటారు. ఇక అత్యవసర యుద్ధ సేవలను అందించేందుకు ట్రైనింగ్ పొందిన అమెరికా ఆర్మీ గ్లోబల్ రెస్పాన్స్ ఫోర్స్ (జీఆర్ఎఫ్) దళాలు సైతం 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌లో భాగంగా ఉన్నాయి.

### గల్ఫ్‌కు మరొక మెరైన్ కార్ప్స్ యూనిట్

మెరైన్ కార్ప్స్‌కు చెందిన దాదాపు 2,200 మంది సైనికులతో 3 నౌకలు అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి పశ్చిమాసియా ప్రాంతం దిశగా బయలుదేరాయి. ఇప్పటికే ఒక మెరైన్ కార్ప్ యూనిట్ గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో ఉంది. ఇప్పుడు ఇంకో దాన్ని అక్కడికి పంపుతున్నారు. ఈ పరిణామాల ప్రాతిపదికన ఇరాన్‌పై భూతల దాడులకూ అమెరికా సన్నాహాలు చేస్తోందని అనిపిస్తోందని అమెరికన్ మీడియా సంస్థ కథనంలో విశ్లేషించారు.ప్రెసిడెంట్ ట్రంప్ నుంచి ఆదేశాలు అందగానే, ఇరాన్‌పై భూతల దాడులు చేసేలా అమెరికా ఆర్మీ సన్నద్ధం అవుతోందని పేర్కొన్నారు.

# తెలంగాణ బిల్డింగ్ రూల్స్‌లో మార్పులు

## టీడీఆర్ సవరిస్తూ జీవో జారీ

**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్:**




తెలంగాణ బిల్డింగ్ రూల్స్‌లో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదివారం జీవో జారీ చేసింది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ వినియోగంపై కీలక మార్పులు చేస్తూ తెలంగాణ భవన నిర్మాణ నియమాలు -2012కు పలు సవరణలను జారీ చేసింది. 10 నుంచి 20 అంతస్తులు నిర్మించే భవనాలకు 3 శాతం టీడీఆర్, 21 అంతస్తులకుపైగా నిర్మించే భవనాలకు 5 శాతం టీడీఆర్ సవరిస్తూ జీవో జారీ ప్రకటించింది. బిల్డింగ్ పర్మిషన్ సమయంలో 50 శాతం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ సమయంలో 50 శాతం టీడీఆర్ సమర్పణ తప్పనిసరి అని ప్రభుత్వం పేర్కొంది. ఆ ఉత్తర్వు ప్రకారం... భవన నిర్మాణ నిబంధనలలో సడలింపులు, టీడీఆర్ వినియోగానికి సంబంధించి మెరుగైన వెసులుబాట్లు కల్పించాలని కోరుతూ వివిధ వర్గాల నుండి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం సమీక్షించింది. ఈ అభ్యర్థనలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం కొన్ని సవరణలను ప్రవేశపెట్టినట్లు తెలంగాణ గెజిట్‌లో ప్రచురించబడతాయి. కీలక మార్పులలో ఒకటి ఏమిటంటే, చిమ్నీలు, కూలింగ్ టవర్లు, లిఫ్ట్ మెషీన్ గదులు, నీటి ట్యాంకుల వంటి కొన్ని పనికిరాని భాగాలను మినహాయించి, 21 అంతస్తులు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు కలిగిన నిర్మాణాలను బహుళ అంతస్తుల భవనాలు గా పునర్నిర్వచించడం. 750 నుండి 2,000 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన స్థలాల్లో, 18 నుండి 21 మీటర్ల ఎత్తు గల భవనాలను నిర్మించుకోవడానికి కూడా ఈ సవరణలు అనుమతులను నిర్మాణదారులు టీడీఆర్ ను వినియోగించుకుంటూ, పార్కింగ్, ఇతర నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, టీడీఆర్ వినియోగం ద్వారా సెట్‌బ్యాక్ నిబంధనలలో సడలింపులను ప్రభుత్వం అనుమతించింది.

రోడ్డు విస్తరణ సందర్భాలలో, కనీస నిబంధనలను పాటిస్తూనే సాధారణ భవనాలకు సంబంధించిన సెట్‌బ్యాక్‌లలో సడలింపులు ఇవ్వవచ్చు. అదే సమయంలో, బహుళ అంతస్తుల భవనాల విషయంలో, అన్ని వైపులా కనీసం ఏడు మీటర్ల సెట్‌బ్యాక్‌ను తప్పనిసరిగా పాటిస్తే, అనుమతించదగిన సెట్‌బ్యాక్‌లలో గరిష్టంగా 10 శాతం వరకు సడలింపును అనుమతించవచ్చు.

# విధి ఆడిన వింత నాటకం

## సాయం కోసం ఎదురుచూపు!

**టీ మీడియా ,మార్చి 22, కొణిజర్ల :**



అతనో సామాన్య యువకుడు తండ్రిని కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకుని, తమ్ముడికి అండగా నిలవాలనుకున్నాడు. చదువుకుని గొప్ప ప్రయోజకుడై తన కుటుంబాన్ని నిలబెట్టాలని నిత్యం శ్రమిస్తున్నాడు. కానీ, విధి ఆ పచ్చని కుటుంబంపై పగబట్టింది. ఒక ఘోర రోడ్డు ప్రమాదం ఆ యువకుడి కలలను చిన్నాభిన్నం చేసింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామానికి చెందిన ముత్యాల అఖిల్ (22) (ముత్యాల భాస్కర్ కుమారుడు) ఇటీవల ఒక ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో అఖిల్ కాలుకు తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం అఖిల్ హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో గల వెల్నెస్ హాస్పిటల్‌లో మృత్యువుతో పోరాడుతున్నాడు. అఖిల్ తండ్రి గతంలోనే మరణించారు. తండ్రి లేని లోటు ఉన్నప్పటికీ, ఎంతో మంచితనం కలిగిన అఖిల్ అధైర్యపడకుండా తన తమ్ముడితో కలిసి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నాడు. కష్టపడి పైకి వచ్చి కుటుంబాన్ని గట్టెక్కించాలని పోరాడుతున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బ తీసింది.అఖిల్ కాలుకు శస్త్రచికిత్స చేసి, అతడిని మళ్ళీ మామూలు మనిషిని చేయడానికి సుమారు 15 లక్షల రూపాయలు ఖర్చవుతాయని వైద్యులు స్పష్టం చేశారు. తండ్రి లేని ఆ కుటుంబానికి అంత పెద్ద మొత్తం సమకూర్చుకోవడం అసాధ్యంగా మారింది. అఖిల్ మంచితనం తెలిసిన గ్రామస్తులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. తను మిత్రులు అంతా సోషల్ మీడియాలో తమకు తోచిన విధంగా సహాయ పడుతున్నారు.మా అన్నయ్యే మాకు సర్వస్వం.. తను కోలుకోవడానికి దాతలు మనసుపడి సహాయం చేయండి" అని అఖిల్ తమ్ముడు ,కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. తనికెళ్ళ గ్రామ ప్రజలు, దాతలు మానవత్వంతో స్పందించి, అఖిల్ ప్రాణాలను నిలబెట్టాలని ప్రార్థిస్తున్నారు.సహాయం చేయదలచిన వారు ఈ క్రింది బ్యాంకు ఖాతాకు పంపవచ్చు:పేరు: పెదగవుండ్ల నరసింహారావు బ్యాంకు:యాక్షన్ బ్యాంకు ,ఫోన్ పే: 91776 93361,ఖాతా సంఖ్య: 918010061846460, ఐఎఫ్‌సీఎస్ కోడ్: UTIB0000273



# దొంగలే నీతిమంతులుగా మాట్లాడడం విడ్డూరం

- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**

గంజాయి మొక్కను పీకి అవతల పడేయాలని వనపర్తిని కాపాడుకుందాం వనపర్తిని మార్చుకుందామని 2023 లో జరిగిన ఎన్నికల్లో ప్రజలను కోరితే పీకి అవతల పరేశారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి గత ఐదు సంవత్సరాలు అధికారం అప్పగిస్తే పాలకొండ దగ్గర దొంగ పిల్లిని కాపలా పెట్టినట్లు నియోజకవర్గంలోని సంపదనంత దోచుకున్నాడని ఆయన విమర్శించారు.నేను ఎమ్మెల్యే అయిన తర్వాత 2024 లో సంతస్థలం సంతకు కెటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి లెటర్ రాశారని ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ మంత్రి కూడా జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ క్రమంలో పొజిషన్ను పూజారిలే ఉంటే దేవదాయ శాఖతో మాట్లాడి ఇందుకు సంబంధించిన సమస్యను పరిష్కరించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పారు.ఇదిలా నడుస్తుండగానే ఎమ్మెల్యేగా తానే పూజార్ల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నిద్దామని వెళ్లే క్రమంలోఈ పాలకాడి పిల్లి ఆయన పూజారి తరుపు అడ్వకేట్ ఎమ్మెల్యేకి సహకరించొద్దని, మెసేజ్లు పెట్టిన దరిద్రుడు సంతపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.పెబ్బేరు సంత పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో నడుస్తోందని చిట్టచివరి వరకు అంతస్థలం పెబ్బేరు సంతకే దక్కేల చూస్తామని ఆయన అన్నారు.పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ప్రతిది బయట పెట్టాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, తిరుపతయ్య, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**టీ మీడియా మార్చి 22 -ఖమ్మం**



తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ డిమాండ్ చేశారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ 250 గజాల ఇంటి స్థలం, 2500 పెన్షన్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించడం బాధాకరం అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వారిని పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కొరివి ధనలక్ష్మి, రమాదేవి, కొమ్ము లక్ష్మి, ఉపేందర్ పాల్గొన్నారు.

# జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన

- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో :**



దేశవ్యాప్తంగా జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఖైదీల రద్దీని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న వసతులపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా జైళ్లలో స్థితిగతులపై దాఖలైన పిటిషన్‌ను సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం, ఈ ఏడాది మార్చి 1 నాటికి జైళ్లలో ఉన్న ఖైదీల సంఖ్య, మంజూరైన సామర్థ్యం వంటి వివరాలను మే 18 లోగా అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని హోంశాఖ కార్యదర్శులను ఆదేశించింది. జస్టిస్ విక్రమ్?నాథ్, జస్టిస్? సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.జైళ్లలోని చిన్నారులకు అందుతున్న విద్య, ఆరోగ్య సదుపాయాలపై నివేదికమహిళా ఖైదీలతో పాటు వారితోపాటు ఉంటున్న చిన్నారుల భవిష్యత్తుపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఆయా చిన్నారులకు అందుతున్న విద్య, ఆరోగ్య సదుపాయాలపై స్పష్టత ఇవ్వాలని కోరింది. జైళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అమికస్ క్యూరీ అందించిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు జైళ్లలో పాలనా సంస్కరణలు అనివార్యమని అభిప్రాయపడింది. ఈ విచారణను సమర్థంగా పరిగణనలోకి తీసుకోవడానికి తాజా సమాచారం అందుబాటులో ఉండటం అత్యవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నమోదు చేసిన గణాంకాలు 2023 సంవత్సరానికి సంబంధించినవని తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలోనే ఈ కేసు తదుపరి విచారణను మే 26కు వాయిదా వేసింది.సోషల్? మీడియాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు ఆందోళనమరోవైపు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన వీడియోలను ప్రజలు వెంటనే సోషల్? మీడియాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు శనివారం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యలు పారదర్శక విచారణకు ముప్పుగా మారతాయని చెప్పింది. నిందితుల వీడియోలు, ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాల్లో అప్‌లోడ్ చేసి, ప్రజల్లో పక్షపాత ధోరణిని సృష్టిస్తున్నారంటూ ఓ పిల్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

# ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా ,మార్చి 22,పెబ్బేరు**



ఆరోగ్యమే మహాభాగ్యం రంగాపూర్ గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి సంకల్పించారు గ్రామంలో అపోలో హాస్పిటల్ ,సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ,భారత్ కంటి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని వయోవృద్ధులు వికలాంగులు చిన్నారులు దూరప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేరని గ్రామంలోనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించి ఈసీజీ ఆర్తో మోకాళ్ళ నొప్పులకు కీళ్ల నొప్పులకు నడుము నొప్పులకు సంబంధించిన కంటి పరీక్షలు బీపీ షుగర్ దగ్గు జ్వరం తదితర జబ్బులకు సంబంధించి చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు . అనంతరం సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి డాక్టర్ భరత్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఉచితంగా చికిత్స అందించడం మందులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలా గ్రామాలలో సర్పంచులు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి గ్రామస్తులందరికీ ఉచిత వైద్యం అందే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ డాక్టర్ రామిరెడ్డి భరత్, కంటి పరీక్ష డాక్టర్ కృష్ణ ,డాక్టర్ రాఘవేందర్ ,చంద్రాస్ రెడ్డి ,వార్డ్ మెంబర్లు రాములు ,సునీత గ్రామస్తులు చిన్న రాయుడు,గట్టన్న, మన్నెం ఆంజనేయులు ,కథలయ్య, దేవేందర్ రెడ్డి చంద్రయ్య, భగవంతు బాలస్వామి, వెంకటస్వామి ,ఎర్రన్న, చిన్న కురుమన్న,తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఆత్మహత్య

**టీ మీడియా, మార్చి 22, భువనగిరి :**



యాదాద్రి భువనగిరి జిల్లాలో అప్పుల బాధతో రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మకూరు(ఎం) మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన రైతు నాతి మల్లయ్య గౌడ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయిపల్లి గ్రామానికి చెందిన నాటి మల్లయ్య గౌడ్ తనకున్న నాలుగు ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాల కౌలుకు తీసుకుని మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాడు. అయితే పంట పెట్టుబడి కోసం దొరికిన చోటల్లా అప్పులు చేశాడు. తీరా పంట చేతికొచ్చే సమయంలో సాగునీరందక పంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో మల్లయ్య తీవ్రంగా నష్టపోయాడు. పైగా కూతురు పెళ్లి కోసం తీసుకున్న అప్పులు కూడా భారమయ్యాయి. మొత్తం 20 లక్షల అప్పు ఎలా తీర్చాలా అని తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.ఈ క్రమంలోనే అప్పులు తీర్చలేక తీవ్ర నిరాశలో మల్లయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హనుమంతు తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన జిల్లా కార్యవర్గం

**టీ మీడియా, మార్చి 23, వనపర్తి బ్యూరో :**



ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజలకు, కార్యకర్తలకు వెన్నంటూ ఉంటూ పట్టు వీడని విక్రమార్కుల్లాగా కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి సూచించారు.ఆదివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి హాజరై పాల్గొన్నారు. నియమించిన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గాని నియామక పత్రాలు ఇచ్చి, శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానం మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ ఆరు అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. మొదటగా జిల్లా పార్టీ కార్యాలయాన్ని త్వరలోనే నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రతిపాదించగా కమిటీ సభ్యులందరూ ఆమోదించడం జరిగిందని అన్నారు. పదవులను అలంకరణప్రాయంగా చూడొద్దని పనిచేసి ప్రజల మనసు గెలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్,కాంగ్రెస్ డెలికేట్ శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, బ్రహ్మచారి, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, చిర్ల జనార్దన్ సాగర్, కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షులు ఆదిత్య, పాండు సాగర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు యాదగిరి, పర్వతాలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక

**టీ మీడియా, మార్చి 22,పెబ్బేరు:**

పెబ్బేరు పట్టణంలోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో పదవ తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక లో బాగంగా అధికార హోదా తాత్కాలికమని చిన్ననాటి స్నేహం శాశ్వతమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు .ఎస్ ఎస్ సి 1986 87బ్యాచ్ చిన్ననాటి మిత్రుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మిత్రులంతా కలిసి చైర్మన్ దంపతులకు గజమాల శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు .అనంతరం జరిగిన సభలో మిత్రులు మాట్లాడుతూ తమలో ఒకరు మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతాయుతమైన పదవిని చేపట్టడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు . సన్మాన గ్రహీత మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంతో బిజీగా ఉన్నప్పటికీ మిత్రుల పిలుపు మేరకు ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ సరదాగా గడిపారు.

# రైతు భరోసా ప్రత్యక్ష ప్రసారం

**టీ మీడియా, మార్చి 22,పెబ్బేరు :**



పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలోనీ రైతు వేదికలో బాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గత నాలుగు రోజులనుండి జరుగుతున్న రైతు ఉత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫాం పరిశ్రమ ను ప్రారంభించారు .రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా కంచిరావు పల్లి క్లస్టర్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక్ష ప్రసారం లో పాల్గొన్న పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీమతి అరుణ జైపాల్ రెడ్డి ,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, నాయకులు జగదీశ్వర్ రెడ్డి ,అర్జున్ యాదవ్ ,మేఘా రెడ్డి ,జనార్ధన్ రెడ్డి ,ఎవో మున్నా బాషా ,ఎఈఒలు రజిత ,ఆంజనేయులు, ప్రశాంత్, జయశ్రీ,చక్రవర్తి ,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్‌కు సన్మానం

**టీ మీడియా, మార్చి 22, పెబ్బేరు:**



పెబ్బేరు మండలపరిధిలోనీ వై శాఖాపూర్ గ్రామంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాడ శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ రంజాన్ ,తలకంటి శ్రీనివాస్ రెడ్డి ,తెలుగు ఉషాన్ గువ్వల హనుమంతు, గువ్వల రాముడు ,సంద ఈశ్వర్, యూత్ ప్రసిడెంట్ ఏనుమల మధ శివకుమార్ గౌడ్, సంద రాజు ,ఎరుకలి శాంతన్న, కారోబార్ వెంకటేష్ ,పుట్ట లక్ష్మణ్, కురువ శివన్న ,జాడీల రాముడు, కురువ మన్యం, టి శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టి మీడియా, మార్చి 22, మధిర:**



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సిమెంట్ ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి

**టీ మీడియా ,మార్చి 22,బూర్గంపాడు:**



సిమెంట్ ట్యాంకర్ ఎదురుగా బైక్‌ను ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పోలవరం వద్ద శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన కొండా దేవా(25) వ్యక్తిగత పనుల నిమిత్తం భద్రాచలం నుండి ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, మార్గమధ్యలోని పోలవరం గ్రామం వద్ద అతివేగంగా ఎదురుగా వచ్చిన సిమెంట్ ట్యాకంర్ ఇతన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


## టి మీడియా (తెలుగు డిజిటల్) ఆన్లైన్ సేవలు

మీరున్న చోటు నుండి ఒక్క కాల్‌తో ఈ క్రింది సేవలు సులువు గ పొందండి.

1)టైటిల్ రిజిస్ట్రేషన్ (ఆర్ఎన్ఐ) కలిగిన ప్రింట్ పత్రిక వివరాలు,ప్రింటింగ్ అనుమతులు.
2) వెబ్సైట్ డోమెయిన్ ఐడి నుంబర్ /ప్రారంభం /రెన్యూవల్ వివరాలు
3)జీ ఎస్టీ నెంబర్ ద్వారా.లైసెన్స్ దారుడు వివరాలు, వ్యాపార వివరాలు.ఇతరాలు
4)తెలంగాణ,/ఆంధ్ర ప్రదేశ్ లో ఇంటి నెంబర్ ద్వారా :సమందిత ఆస్థిస్వభావం/ యాజమాని /పన్ను / ప్రాంతం వివరాలు.
5)గ్రామం /బ్లాక్ ఓటర్ల వివరాలు.
6)ఇతిక్స్ కోడ్ 2021 ప్రకారం డిజిటల్ మీడియా ఏర్పాటు సహకారం కోసం
7)న్యూస్ /పేపర్ వెబ్సైట్స్ డిజయినింగ్ /అప్లోడింగ్ కోసం
8)వెబ్ సైట్ డోమెయిన్ / వెబ్ ఓనర్ షిప్ సర్టిఫికెట్ ప్రాసెసింగ్ కోసం.
9)న్యూస్ ఏజెన్సీ సేవలు
10)న్యూస్ పేజీ లు డిజియిన్
11) ఆధార్ కార్డు నెంబర్ రేషన్ కార్డు /రేషన్ పొందిన వివరాలు
12)రేషన్ షాప్ అడ్రెస్, డీలర్ వివరాలు, కోటా అలాట్ మేంట్ వివరాలు
13)తెలంగాణ లోని మద్యం దుకాణాల లైసెన్స్ దారులు వివరాలు ,లైసెన్స్ లోని షాప్ అడ్రెస్
14) తెలంగాణ లోని బ్లడ్ బ్యాంక్ ల అడ్రెస్, లైసెన్స్ దారుడు అయిన స్వచ్ఛంద సంస్థ వివరాలు
15) విద్య సంస్థ లు కు చెందిన సొసైటిలు వివరాలు. తదితర కోసం సంప్రదించండి

**టి మీడియా :8919710365**

నోట్ :ఎటువంటి ఉచిత సేవలు లేవు. సేవను బట్టి రుసుము చెల్లించాలి.

# ఓటర్లకు సౌకర్యాలు ఉండాలి

- అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ కీలక ప్రకటన

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో :**
అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, బంగాల్ శాసనసభ ఎన్నికలతో పాటు మరో ఆరు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ రోజున మొత్తం 2,18,807 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల కమిషనర్లకు (సీఈఓలకు) సూచించింది. ఈ మేరకు పత్రికా ప్రకటన రిలీజ్ చేసింది.

– సీఈసీ ప్రకటనలో ఏముందంటే?

పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఓటర్లు వేచి ఉండేందుకు ప్రదేశం, మరుగుదొడ్డి, తగినంత లైటింగ్, దివ్యాంగుల కోసం సరైన వాలుతో కూడిన ర్యాంప్, స్టాండర్ట్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్, సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీఈసీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల, యూటీల ఎన్నికల కమిషనర్లను ఆదేశించింది. అలాగే పోలింగ్ కేంద్రంలో వేచి ఉండేవారు కూర్చొనేందుకు బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు, అలాగే వారి అవగాహన కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే రకమైన నాలుగు ఓటరు సౌకర్యాల పోస్టర్‌లను ప్రదర్శించాలని కోరింది. ఈ పోస్టర్‌ల్లో పోలింగ్ కేంద్రం వివరాలు, అభ్యర్థుల జాబితా, అనుమతించే ఐడెంటిటీ ప్రూఫ్స్ జాబితా, ఓటింగ్ ప్రక్రియ వివరాలు ఉండాలని చెప్పింది.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు తమ పోలింగ్ బూత్ నంబరును, ఓటరు జాబితాలోని క్రమ సంఖ్యను కనుగొనడంలో సహాయపడటానికి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓ)/వీఏబీ) అందుబాటులో ఉంటాలని సీఈఓ పేర్కొంది. ఓటర్లు పోలింగ్ ప్రాంగణానికి సమీపిస్తున్నప్పుడు వీఏబీలు ఓటర్లకు అవసరమైన సూచనలు, సహాయం చేయాలని సూచించింది.

అలాగే పోలింగ్ స్టేషన్ ప్రవేశ ద్వారం వెలుపల ఓటర్ల కోసం మొబైల్ ఫోన్ డిపాజిట్ సౌకర్యం కల్పించాలని స్పష్టం చేసింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ముందు తమ ఫోన్‌ను (స్విచ్ఛాఫ్ చేసి) అక్కడి వాలంటీర్‌కు ఇచ్చి, ఓటేసిన తర్వాత మళ్లీ ఫోన్‌ను తీసుకోవచ్చని వెల్లడించింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించింది. ఓటర్లకు ఎలాంటి ఆటంకాలు లేని, ఆహ్లాదకరమైన ఓటింగ్ అనుభవాన్ని అందించేందుకు, పోలింగ్ తేదీలకు చాలా ముందుగానే అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించింది.

– ఈవీఎంల మొదట దశ ర్యాండిమైజేషన్ పూర్తి

అసోం, కేరళ, పుదుచ్చేరిలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంలు, వీవీప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని భారత ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారని పేర్కొంది. ఈవీఎంలను వాటి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను రెండు దశల ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. కాగా, ఈవీఎం రాండమైజేషన్ అనేది ఈవీఎంలను ఏ నియోజకవర్గానికి, ఏ పోలింగ్ కేంద్రానికి కేటాయించాలో నిర్ణయించే ప్రక్రియ. ఇది రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశలో నియోజకవర్గాల వారీగా, రెండో దశలో పోలింగ్ కేంద్రాల వారీగా యంత్రాలను కేటాయిస్తారు. ఇది ఎన్నికల్లో పారదర్శకతను పెంచుతుంది. అందుకే సీఈసీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపడుతోంది.

– త్వరలో అసెంబ్లీ ఎన్నికలు

కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవలే కేరళ, తమిళనాడు, బంగాల్, అసోం, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ చేసింది. కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. బంగాల్‌లో ఏప్రిల్ 23, 29న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. అలాగే తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. ఈ నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం, మరో ఆరు రాష్ట్రాల్లో జరిగే ఉపఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.కాగా, కేరళలో ప్రస్తుతం ఎల్డీఎఫ్ అధికారంలో ఉండగా, ఈ సారి అక్కడ లెఫ్ట్ కూటమి, యూడీఎఫ్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు ఏర్పడింది. బంగాల్‌లో టీఎంసీ పాలన కొనసాగుతుండగా, ఆ పార్టీకి ఈ సారి బీజేపీ గట్టి పోటీ ఇవ్వనుంది. అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధించాలని సిద్ధమవుతుండగా, కమళదళాన్ని దెబ్బకొట్టాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకే, టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది.

## ప్రగతి ప్రణాళికకి కనబడని కస్తూర్బా

- ఆవరణ అంతా పిచ్చి చెట్లు

**టి మీడియా, మార్చి 22, ఖమ్మం రూరల్ :**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అన్ని వ్యవస్థలలో అనేకరకాల సమస్యలను పరిష్కరించడమే కాకుండా విద్యా వైద్యంలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరచి జూన్ 2 నాటికి దేశంలోనే ఒక గొప్ప ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటికీ ఈ కార్యక్రమం ప్రస్తుతం ఖమ్మం రూరల్ మండలంలోని ఎదలాపురం మున్సిపాలిటీలో కొన్ని పరిసర ప్రాంతాలను మరియు విద్యాలయాలను చూస్తే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు ఇంకా కొన్ని పాఠశాలలు కనబడటలేదు అన్న దుస్థితి కనిపిస్తుంది.సీఎం రేవంత్ రెడ్డి మరియు సహా మంత్రులు అంత ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజా సమస్య లు పరిస్కారం లో భాగస్వాములు అవుతుంటే ఖమ్మం రూరల్ లోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిది లోని కొన్ని పాఠశాలల్లో చుట్టూ పిచ్చి మొక్కల తో దోమలకి ఆవాసం గ మారిన అక్కడి వారికి కనబడుటలేదు. అందుకు నిదర్శనం గ స్థానిక కస్తూర్బా పాఠశాల ఆవరణ కనిపిస్తుంది,

**కస్తూర్బా పాఠశాలను పరిశీలిస్తే**

మున్సిపల్ కార్యాలయం కు కొద్దీ దూరం లో కస్తూర్బా గాంధీ పాఠశాల ఉండి వందల సంఖ్యలో పేదింటి విద్యార్థినలకు విద్యను అందిస్తున్న కస్తూరిబా పాఠశాల ఆవరణ చుట్టూ పిచ్చి మొక్కల మరియు గడ్డి తో దోమలకి ఆవాసం మారీ విద్యార్థినల ఆరోగ్యని సవాలు చేస్తూన్న ప్రగతి ప్రణాళికకు కనబడుటలేదని విద్యార్థినీల తల్లిదండ్రులు చింతిస్తున్నారు.

## తెలుగు డిజిటల్ మీడియా ప్రెస్ క్లబ్ కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

**టి మీడియా, మార్చి 22, ఖమ్మం:**



ఖమ్మం టి మీడియా కార్యాలయంలో డిజిటల్ మీడియా ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక గురించి సన్నాహక సమావేశం జరిగింది.. సమావేశం లో కన్వీనింగ్ కమిటీ ఎన్నిక జరిగింది. 30/3/2026న తిరిగి సమావేశం అయ్యి పూర్తిస్తాయి కమిటీ ఎన్నుకోవాలి అని నిర్ణయం జరిగింది.
ఈ సమావేశంలో కన్వీనర్‌గ జె.గోపి, ఉప కన్వినర్‌లుగ టి.క్రాంతి కుమార్, ఎం.వేణు, బానోత్.శ్రీనివాస్

**జాయింట్ కన్వీనర్‌లు**

1) ఉండేటి వెంకన్న, 2)రాం బ్రహ్మం, 3)సిలివేరు వీరమల్లయ్య, 4)శనగపాటి మురళీ కృష్ణలను ఎన్నుకోవడం జరిగింది.

## బాధ్యతలు చేపట్టిన జిల్లా కార్యవర్గం

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**



ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజలకు, కార్యకర్తలకు వెన్నంటూ ఉంటూ పట్టు వీడని విక్రమార్కుల్లాగా కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి సూచించారు.ఆదివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి హాజరై పాల్గొన్నారు. నియమించిన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గాని నియామక పత్రాలు ఇచ్చి, శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానం మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ ఆరు అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. మొదటగా జిల్లా పార్టీ కార్యాలయాన్ని త్వరలోనే నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రతిపాదించగా కమిటీ సభ్యులందరూ ఆమోదించడం జరిగిందని అన్నారు. పదవులను అలంకరణప్రాయంగా చూడొద్దని పనిచేసి ప్రజల మనసు గెలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్,కాంగ్రెస్ డెలికేట్ శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, బ్రహ్మాచారి, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, చిర్ల జనార్దన్ సాగర్, కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షులు ఆదిత్య, పాండు సాగర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు యాదగిరి, పర్వతాలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు. సమస్యపై దృష్టి సారించి పాఠశాలలోని ఉన్న పిచ్చి మొక్కల ను గడ్డి నీ తొలగించాలని కోరుకుంటున్నారు.

## డ్రైనేజీ పనులకు శ్రీకారం

- పదేళ్ల నిరీక్షణకు తెర...

**టీ మీడియా ,మార్చి 22,కోనరావుపేట:**



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో గత పదేళ్లుగా ప్రజలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దిశగా అడుగులు పడాయి. గ్రామంలోని 7వ వార్డులో నేవురి దేవరాజు ఇంటి పరిసరాల్లో నెలకొన్న మురుగునీటి సమస్యను నివారించేందుకు గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ ఆధ్వర్యంలో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను సర్పంచ్ గౌతమి ప్రశాంత్, ఉప సర్పంచ్ పూంద్ర రాజిరెడ్డి, వార్డు సభ్యులు శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పదేళ్లుగా డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి పనులను ప్రారంభించామని తెలిపారు. ఎన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం దొరకడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధిలో రాజీ పడకుండా, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూంద్ర రాజిరెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు ప్రతినిధులు, స్థానికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన భద్రాద్రి రామాలయం

**టీ మీడియా ,మార్చి 22,భద్రాచలం:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ సీ తా రా మ చ ం ద్ర స్వా మి దేవాలయం శనివారం వేలాదిమంది భక్తులతో పోటెత్తింది. రంజాన్ సెలవు దినం వెంటనే ఆదివారం రావడంతో రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది ప్రజలు గ్రామ దర్శనం కోసం వివిధ వాహనాల ద్వారా భద్రాచలం చేరుకోవడంతో భద్రాద్రి రామాలయం మొత్తం రామస్మరణతో మారుమోగింది. దీంతో ప్రధాన దేవాలయంలోని మూలవర్ల దర్శనం మూడు గంటలకు పైగా సమయం పట్టింది. శ్రీరామ నవ మి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవడంతో భక్తులు కల్యాణ రాముని దర్శించేందుకు భారీగా తరలివచ్చారు. దీంతో అధికారులు విస్తృత ఏర్పాటు చేశారు

## కష్టపడ్డ వారికే కాంగ్రెస్ లో గుర్తింపు

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి
- డిప్యూటీ సీఎం భట్టిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన రామ్మూర్తి

**టీ మీడియా,మార్చి22, సింగరేణి (కారేపల్లి):**



కాంగ్రెస్ పార్టీ కోసం జెండా మోసి కష్టపడిన వారికి ఎప్పటికైనా గుర్తింపు వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి అన్నారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బానోతు రామ్మూర్తి ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ దశాబ్దాలుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధిష్టానం తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

- రాష్ట్రం బడ్జెట్ ను సవరించాలి-సిపిఎం డిమాండ్

**టీ మీడియా,మార్చి22, సింగరేణి (కారేపల్లి):**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. ఉసిరికాయలపల్లిలో ఆదివారం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తుందని విమర్శించారు.2026-27 సంవత్సర అసెంబ్లీలో మూడోసారి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు చూస్తుంటే ప్రజా సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించట్లేదన్నారు. 6 గ్యారెంటీలు 420 హామీల అమలుకు రూ.50713 కోట్లు ఏమాత్రం సరిపోవన్నారు. తక్షణమే బడ్జెట్ నిసవరించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.23179 కోట్ల కేటాయింపు, విద్యారంగ అభివృద్ధికి కేటాయింపు నామ మాత్రంగానే ఉన్నాయని తెలిపారు.అధికారంలోకొస్తే ఏడాది కి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి తీరా ఇప్పుడు చూస్తే, 67,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారన్నారు. వాటిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలే ఉన్నాయని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినకా ఇచ్చినవి కేవలం 20 వేల ఉద్యోగాలు మాత్రమే నని అన్నారు. రైతు భరోసా, దళిత గిరిజన వెనకబడిన తరగతుల సంక్షేమ నిధుల్లో కూడా కోత పెడుతూ కోతల బడ్జెట్ గా మారిందన్నారు. బడ్జెట్ పునసమీక్షించి ప్రాధాన్యత రంగాలకు బడ్జెట్ ను పెంచేలా బడ్జెట్ సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈసమావేశంలో వైరా డివిజన్ సీపీఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, భానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య. తేజావత్ చందర్, దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పట్లోల్ల అశోక్ రెడ్డి

**టీ మీడియా మార్చి ,22: టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. టేక్మల్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల అశోక్ రెడ్డిని మెదక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పార్టీ బలోపేతమే లక్ష్యంగా నియామకాలు:

**నాయకుల హర్షం**

గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో అత్యంత క్రియాశీలకంగా పనిచేస్తున్న అశోక్ రెడ్డికి తగిన గుర్తింపు లభించిందని మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నియామకం ద్వారా జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అశోక్ రెడ్డి కృతజ్ఞతలుతనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు అశోక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ సీనియర్ నాయకులు మాన్ కిషన్ ఇతర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## వన్యప్రాణుల వేటలో ఒకరి మృతి

**టీ మీడియా ,మార్చి 22, మణుగూరు:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు అటవీ ప్రాంతం అక్రమ వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది. వన్యప్రాణులను వేటాడటం కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ఒక మనిషి ప్రాణాన్ని బలితీసుకున్నాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పగిడేరు గ్రామానికి చెందిన సుమన్ అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి తెల్లవారుజామున వేట కోసం ఖమ్మం తోగు – – బుగ్గ అడవుల్లోకి వెళ్లారు. అదే సమయంలో అడవి జంతువుల కోసం మరో వర్గం వేటగాళ్లు రహస్యంగా భూమికి కొద్దిగా పైన విద్యుత్ తీగలను అమర్చారు. చీకట్లో ఆ తీగలను గమనించని సుమన్, వాటిని తాకడంతో ఒక్కసారిగా షాక్‌కు గురై ఘటనా స్థలంలోనే మరణించాడు. సుమన్‌తో పాటు ఉన్న మిగిలిన ముగ్గురు అప్రమత్తమవ్వడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పెద్దపల్లి ప్రాంతానికి చెందిన కొందరు వలస గిరిజనులు అటవీ జంతువుల మాంసం కోసం ఈ విద్యుత్ ఉచ్చులను అమర్చినట్లు గుర్తించారు. వేటగాళ్ల మధ్య ఉన్న పోటీ మరియు ఇలాంటి ప్రమాదకరమైన పద్ధతులు వాడటం వల్ల ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని, ఇలాంటి ప్రమాదకరమైన విద్యుత్ తీగలు అమర్చడం వల్ల కేవలం జంతువులే కాకుండా అడవిలోకి వెళ్లే సాధారణ ప్రజలు, పశువుల కాపరులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.అటవీ ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ విద్యుత్ తీగలు అమర్చడం వల్ల వన్యప్రాణులతో పాటు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. అడవి బిడ్డలుగా చెప్పుకునే వారు ఇలా అటవీ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవడం పట్ల పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయగలమని స్థానికులు కోరుతున్నారు

## గల్ఫ్ క్షిపణి దాడిలో మహబూబాబాద్ జిల్లా వాసి మృతి

**టీ మీడియా ,మార్చి 22,మహబూబాబాద్,:**



సౌదీ అరేబియా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఒక నిరుపేద కుటుంబంలో తీరని శోకాన్ని నింపాయి. మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన రవిగోపాల్ అనే వ్యక్తి సౌదీలో జరిగిన క్షిపణి దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఉపాధి నిమిత్తం గత కొంతకాలంగా సౌదీ అరేబియాలో పనిచేస్తున్న రవిగోపాల్, ఇరాన్ జరిపిన డ్రోన్, క్షిపణి దాడుల సమయంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ట్రంప్ ఆరోగ్యంపై మళ్లీ చర్చ

- ఫ్లైట్ దిగేటప్పుడు తడబడ్డారా

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్య విషయంపై చర్చ మరోసారి వార్తల్లోకెక్కింది. ఎయిర్‌ఫోర్స్ వన్ నుంచి కిందికి దిగేటప్పుడు ఆయన కాస్త తడబడుతూ అడుగులు వేసినట్లు తెలుస్తోంది. శనివారం ఎయిర్‌ఫోర్స్‌వన్‌లో ట్రంప్ ఫ్లోరిడాకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఆయన రెయిలింగ్ పట్టుకుని కిందికి దిగే క్రమంలో మధ్య మధ్యలో ఆగుతూ, తడబడుతూ, జాగ్రత్తగా అడుగులు వేస్తున్న వీడియోలు సోషల్? మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.అంతకుముందు కూడా జరిగిన ఒక సంఘటన తాజాగా వైరల్ అవుతుంది. ఓ వీడియోలో ట్రంప్ కుర్చీలో కూర్చునేందుకు ఇబ్బంది పడినట్లుగా కన్పిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఆరోగ్యంపై చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు, ఈ వీడియోలపై కొందరు నెగెటివ్ కామెంట్లు పెడుతుండగా, మరికొందరు ఇది సాధారణమైన విషయమేనని అంటున్నారు. ఇక, ట్రంప్ ఆరోగ్యంపై గతంలో కూడా చర్చ జరిగింది. అయితే, వైట్‌హౌస్ మాత్రం ఆ వార్తలను ఎప్పటికప్పుడు ఖండిస్తూనే వచ్చింది. తాను ఆరోగ్యంగా ఉన్నానని ట్రంప్ కూడా చాలా సార్లు పేర్కొన్నారు.

**రాబర్ట్ ముల్లర్ మృతి నాకు సంతోషంగా ఉంది**

అంతకుముందు, ట్రంప్? తన ట్రూత్? సోషల్?లో ఓ పోస్ట్? చేశారు. అందులో ఎఫ్?బీఐ మాజీ చీఫ్? రాబర్ట్ ముల్లర్ చనిపోవడంపై అధ్యక్షుడు? కీలక వ్యాఖ్యలు చేశారు. రాబర్ట్? మృతి పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు పోస్ట్?లో రాసుకొచ్చారు.? రాబర్ట్? మృతి చెందినందకు తనకు చాలా సంతోషంగా ఉందని, ఇక నుంచి ఆయన అమాయకులను ఇబ్బంది పెట్టలేరని అందులో పేర్కొన్నారు. 81 ఏళ్ల రాబర్ట్ పార్కిన్సన్? వ్యాధితో శుక్రవారం చనిపోయారని ఆయన కుటుంబీకులు తెలిపారు. అనంతరం ట్రంప్ ఈ పోస్ట్ చేశారు.ఇక, రాబర్ట్? విషయానికొస్తే, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్యూ, బుష్? హయాంలో ఎఫ్?బీఐలో చేరారు రాబర్ట్?. 12 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు అందులో పనిచేశారు. ఆయన నాయకత్వంలో ఎఫ్?బీఐ దేశీయ నేరాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించింది. దాంతో పాటు ఉగ్రవాద వ్యతిరేఖ చర్యలు కూడా తీసుకుంది. అయితే, ట్రంప్? తొలిసారిగా 2016లో అమెరికా పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత, ఆయన విజయానికిరష్యాసహాయమందించిందని ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై అమెరికా న్యాయశాఖ జరిపిన విచారణలో రాబర్ట్? ప్రత్యేక న్యాయ సలహాదారుగా పనిచేశారు. దీంతో రాబర్ట్?ను ట్రంప్ పాలకవర్గం చాలా సార్లు బహిరంగంగా విమర్శలు గుప్పించింది.

**బంగారు నాణెంపై ట్రంప్?**

ఇదిలా ఉండగా, దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బంగారు నాణెంపై కనిపించడానికి ఆయన ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మార్చి 19న జరిగిన ఓ సమావేశంలో, అమెరికా లలిత కళల కమిషన్ ఆ స్మారక బంగారు నాణెం డిజైన్‌ను ఆమోదించింది. తుది కొలతలు ఖరారైన అనంతరం ఈ నాణెం ముద్రణ జరగనున్నట్లు తెలుస్తోంది. కాగా, గతంలో, 1926లో అమెరికా స్వాతంత్ర్యానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ముద్రించిన ఒక స్మారక నాణెంపై 30వ అమెరికా అధ్యక్షుడు కాల్విన్ కూలిడ్జ్, జార్జ్ వాషింగ్టన్‌తో పాటు కనిపించారు. దేశ 250వ పుట్టినరోజుకు చేరువవుతున్న తరుణంలో, మన దేశం, ప్రజాస్వామ్య శాశ్వత స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే నాణేలను సిద్ధం చేయడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. అటువంటి నాణేల ముందు భాగానికి, మన ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే ఎక్కువ ప్రతీకాత్మకమైన రూపం మరొకటి లేదు” అని యూఎస్ ట్రెజరర్ బ్రాండన్ బీచ్, ఫాక్స్ బిజినెస్‌కు ఇచ్చిన ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు, ప్రతిపాదిత స్మారక నాణెం చలామణిలో ఉన్న కరెన్సీకి వేరుగా ఉంటుందని బీచ్ పేర్కొన్నారు.